గౌరవనీయ డాక్టర్ న్యాయమూర్తి శ్రీ. బి.శివ శంకర రావు

ఎం.ఎ.సి.ఎం.ఎ.నెంబరు.5251/2014 మరియు ఎమ్.ఎ.సి.ఎమ్.ఎ.సంఖ్య.2560/2015

ఉమ్మడి ఉత్తర్వు:-

వాదనలు విన్న తరువాత కేసులోని ఆలస్యము మాఫీ చేయబడెను. కేసు క్రమముగా ఉంటే, అప్పీలును నంబరు చేయాలని రిజిస్ట్రీని ఆదేశించుచూ, ఇరువైపుల న్యాయవాదుల అభ్యర్ధన మేరకు తుది విచారణకు అప్పీలు తీసుకొనెను.

2. ఎపి.ఎస్.ఆర్.టిసి. (అప్పీలుదారు) తరపు న్యాయవాది యొక్కయూ, క్లెయిమెంట్స్ ప్రతివాదులు 1 మరియు 2 తరపు న్యాయవాది యొక్కయూ మరియు 4వ ప్రతివాది – ఇన్సూరెన్స్ కంపెనీ తరపు న్యాయవాది యొక్క వాదనలు విన్నాను. మూడవ ప్రతివాది కేసులోని లోపము వలన అతని కేసు కొట్టివేయబడెను. ఈ విషయము అవార్డులోనూ, తేది.09-11-2015 నాడు డాకెట్ లో అప్పీల్ మూడవ ప్రతివాది అవసరమైన కక్షిదారుడు కాదని రికార్డు చేయుటను బట్టి తెలియుచున్నది.అంతే కాక మూడవ ప్రతివాది ఇంప్లీడ్ అయిననూ, తాజా నోటీసు తీసుకోనందున ఆమోదించబడలేదనియూ,'మేకా చక్రరావు వర్సెస్ ఎలుబండి బాబూరావు' కేసును బట్టి, అట్టి విషయము అడ్డంకి కాదనియూ తెలియుచున్నది.అందువలన, క్లెయిమెంట్స్ యొక్కయూ,ఆర్.టి.సి. మరియు ఇన్సూరెన్స్ కంపెనీ తరపు న్యాయవాది యొక్క వాదనలు విని, రికార్డులో గల మెటీరీయల్ ను శ్రద్ధగా పరిశీలించితిమి.

3. మూడు సంవత్సరములు వయస్సు గల అమ్మాయి తల్లిదండ్రులైన ఇద్దరు క్లెయిమెంట్స్ క్లెయిమ్ పిటిషన్ ను దాఖలు చేసిరి.కేవలము ఎపి.ఎస్.ఆర్.టి.సి. ఒకదానినే జావాబు దారిగా చేసి, వాహన యజమానుని మరియు భీమాదారుని వదిలి వేసి, బస్సును ఎపి.ఎస్.ఆర్.టి.సి. అద్దెకు తీసుకొన్న కారణమును చూపించుట ట్రిబ్యూనల్ చేసిన పెద్దతప్పనే, వాదన గలదు. ఆ ఒక్క వివాదమును బట్టి తీర్పు నిలిచిపోయెను. వాస్తవానికి 'ఉత్తరప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్, వర్సెస్ కుల్ సమ్' కేసులో చట్టము చక్కగా స్థిర పరచబడెను. ఆ కేసులోని తీర్పు ఈ విధముగానున్నది; యజమాని ఒకసారి వాహనమును భీమా చేయించినట్లయితే, ఆ వాహనము *ఎపి.ఎస్.ఆర్.టి.సి.కి అద్దెకు ఇచ్చినప్పటికీ, భీమా పాలసీని బట్టి, భీమాదారుడే జరిగిన* నష్టమును చెల్లించబద్దుడనియూ, అట్టి బాధ్యత నుండి

విస్మరించబడదనియూ, మరియు మోటారు వాహన చట్టములోని విభాగము 157 క్రింద, అట్టి బాధ్యత నుండి తప్పించుకొనుటకైననూ, అట్టి బాధ్యత క్రింద చెల్లించి, తిరిగి పొందుట కొరకు మనవి చేసికొనుటకుకైననూ , వీలులేదు.ఈ కోర్టులోని, సంపూర్ణ సభ్య ధర్మాసనము వారు, ఎపి.ఎస్.ఆర్.టి.సి. హైదరాబాద్ వర్సెస్ బి. కనకరత్న బాయి కేసులో, ఈ కోర్టువారు ముందు కుల్ సమ్' కేసులోని తీర్పుపై ఆధారపడి వివాదాస్పదంగా ప్రకటించిన విషయమును తిరిగి ప్రతిపాదిస్తూ, భీమాదారు యజమాని నష్టమును చెల్లించబద్ధుడనియూ , అట్టి బాధ్యత నుండి తప్పించబడదనియూ స్థిరమైన తీర్మానము చేసిరి.

4. పైన తెలిపిన దానిని బట్టి, యజమానిని, భీమదారుని, నష్టమును చెల్లించే బాధ్యత నుండి తప్పించి, ఎపి.ఎస్.ఆర్.టి.సి. మాత్రమే బాధ్యత వహించాలనిస్థిర పరచి, ట్రిబ్యూనల్ ఘోర తప్పిదము చేసెను. భీమా దారునికి ఎపి.ఎస్.ఆర్.టి.సి. మరియు వాహన యజమానుని పట్ల సమిష్టి బాధ్యతను స్థిరపరచి, అట్టి దానిని భీమదారుడు వారికి చెల్లించవలెను.ఆ విధముగా అప్పీలు ఆమోదించదగినది. ఎపి.ఎస్.ఆర్.టి.సి. ఎంత సొమ్మును చెల్లించెనో దానిని భీమా దారు నుండి తిరిగి పొందే హక్కు ఎపి.ఎస్.ఆర్.టి.సి.కి ఉందని పత్యేకించి చెప్పనక్కర లేదు. మరియు అవార్డులో మంజూరైన మిగతా సొమ్మును వడ్డీతో సహ భీమా దారుడు చెల్లించవలెను.

పై పరిశీలనలతో, అప్పీల్ అనుమతించబడెను.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేదు..పర్యవసానంగా, పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి ముగించబడెను.

డాక్టర్ బి. శివ శంకర రావు, న్యాయమూర్తి.

తేదీ.17.11.2015